# చిట్టి కథ

- జెన్



## చావు

ఆ గ్రామ ప్రజలంతా..
కరువు వల్ల ఆకలితో
అలమటిస్తున్నారు.
మృత్యువు మాత్రం
ఓ పదిమందిని తిని
కడుపు నింపుకొంది.

## వేస్ట్ ఫెలో



'ఆన్‌లైన్‌లో పరిచయమైన
అబ్బాయి మంచివాడేనా?'
తర్జనభర్జన పడుతూ
అతను పంపిన నంబర్‌కు
కాల్ చేసి...
ఠక్కున కట్ చేసింది.
ట్రూ కాలర్‌లో
అతని ముద్దుపేరు
'వేస్ట్ ఫెలో'.



## అశుభం

కొన్ని కథలు
'ది ఎండ్'తో మొదలై
'ది ఎండ్'తోనే
ముగుస్తాయి.
ప్రైవేటు దవాఖానల్లో
భ్రూణహత్యలు!



## బంతి

కాలేజీ మైదానంలో
క్రికెట్ మ్యాచ్.
అతని బ్యాటింగ్‌లో
అందరూ..
ఆకాశంలోని బంతివైపు
చూస్తున్నారు.
అతను మాత్రం
ప్రేక్షకుల్లోని ఇంతివైపు
చూస్తున్నాడు.

## వడ్డీ

'ప్రతినెలా
జీతం రాగానే..
మీ నాన్న జేబులో
ఓ రెండువేలు
పెడతారెందుకు?'
అడిగింది భార్య.
'చిన్నప్పుడు ఆయన
జేబులోంచి
కొట్టేసిన చిల్లర
పైసలకు వడ్డీ'
బదులిచ్చాడు భర్త.

